## గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 23-08-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-08-23 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-08-24 | 2022-08-25 | 2022-08-26 | 2022-08-27 | 2022-08-28 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 14.0 | 15.0 | 16.0 | 25.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.9 | 34.8 | 35.2 | 35.4 | 34.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.9 | 24.5 | 24.4 | 24.3 | 24.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 77 | 79 | 82 | 82 | 85 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 54 | 58 | 60 | 62 | 66 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 7.0 | 7.0 | 8.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 290 | 290 | 280 | 290 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 8 | 7 | 8 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

జులైలో వేరుశనగ విత్తని రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సజ్జ, కంది, ఆముదము, కొర్ర, అనప వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ పూత దశలో వుండి కలుపుతీత చేపట్టని రైతులు జిప్సం ఎకరాకు 200 కిలోలు చొ.న. మొక్క వరుసల మధ్య వేసుకొని అంతర కృషి చేపట్టాలి.

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకున్న రైతులు నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యురాన్ గుళికలు సెంటుకు 160 గ్రా. చొప్పున వెదజల్లుకోవాలి. నాట్లు చేపడుతున్న రైతులు ప్రధాన పొలంలో కాండం తొలుచుపురుగు ఆశించకుండా నారు చివర్లు త్రుంచి నాటుకోవాలి. సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. వదిలి నాటుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున బాల్య దశలో ఉన్న మొక్కలపై వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • 30 రోజుల వయసులో ఉన్న మొక్కల్లో కత్తెర పురుగు నివారణగా లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుత వాతావరణం చెరకులో కాండం తొలుచు పురుగు, రసం పీల్చు పురుగులైన తెల్లదోమ మరియు పిండినల్లి ఆశించడానికి అనుకూలం. నివారణగా ఎండిన మరియు ముదిరిన ఆకులను తొలగించి మలాథయాన్ 2 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో వైరస్ తెగుళ్ళు ఆశించడానికి అనుకూలం. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • ప్రస్తుత వాతావరణం కూరగాయ పంటల్లో ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా థయోఫినేట్ మిథైల్ 1 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |